క్లుప్తంగా

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన న్యాయవాదులు



రాంచందర్‌రావును సన్మానిస్తున్న న్యాయవాదులు

జగిత్యాలజోన్: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావును బీజేపీ జిల్లా లీగల్ సెల్ న్యాయవాదులు ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు బెజ్జారపు ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ న్యాయవాద వృత్తి నుండి అంచెలంచెలుగా ఎదిగి, చట్ట సభల్లో ఎమ్మెల్సీగా ప్రజా సమస్యలపై పోరాటం చేసిన వ్యక్తి రాంచందర్ రావు అన్నారుఈ సందర్భంగా జిల్లాలో బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని న్యాయవాదులకు సూచించారు.కార్యక్రమంలో బీజేపీ జిల్లా లీగల్ సెల్ న్యాయవాదులు మర్రిపెల్లి సత్యం, అనుమల్ల కృష్ణహరి, జున్ను రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

బీసీల రిజర్వేషన్‌పై హర్షం



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ధర్మపురి: రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు తీసుకున్న 42 శాతం రిజర్వేషన్‌పై కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన పారదర్శకంగా చేపట్టిందని, ఇది దేశంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు. దీనికి సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

17న మంత్రితో సమావేశం

42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేసిన సందర్భంగా ధర్మపురిలోని ఎస్.హెచ్ గార్డెన్‌లో ఈనెల 17న నిర్వహించనున్న సమావేశాన్ని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ హాజరు కానున్నారని సమావేశాన్ని విజయవంతం చేయాలనికోరారు. కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన మార్కెట్ కమిటీ చైర్మన్లు, మండల శాఖ, పట్టణశాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

పురోహితుడికి తెలుగు వెలుగు మహానంది అవార్డు



కిషాన్‌శర్మకు నంది అవార్డు, ప్రశంసా పత్రం

ఇబ్రహీంపట్నం: మండలంలోని కేశాపూర్ గ్రామానికి చెందిన రోట్టే కిషాన్‌శర్మ అనే పురోహితుడికి తెలుగు వెలుగు మహానంది అవార్డుకు ఎంపికైయ్యారు. శనివారం హైదరాబాద్‌లోని త్యాగారాయా గాన సభలో నంది అవార్డు, ప్రశాంస పత్రాన్ని అందచేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంస్థ చైర్మన్ పాలోజు రాజ్‌కుమార్, బతుకమ్మ తల్లి గ్రంథకర్త, ప్రపంచ గిన్నిస్ బుక్‌రికార్డు విజేత బ్రహ్మశ్రీ డాక్టర్ వంగల శాంతికృష్ణ ఆచార్య , డాక్టర్ వలబోజు మోహన్‌రావు, పాల్గొన్నారు.

‘జువ్వాడి’ అధికారం చెలాయించడం శోచనీయం



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

మల్లాపూర్: నియోజకవర్గంలో ఎలాంటి ప్రోటోకాల్ లేని కాంగ్రెస్ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు అధికారం చెలాయించడం శోచనీయమని మాజీ జెడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం మల్లాపూర్‌లో మాట్లాడారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసే ప్రజలు వరుసగా బీఆర్ఎస్ ఆశీర్వదిస్తున్నారన్న విషయాన్ని మరిచిపోవద్దని హితవు పలికారు. మతిభ్రమించిన జువ్వాడి స్థాయిమరిచి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావుల ఇష్టరీతిన విమర్శలు చేస్తున్నాడని దుయ్యబట్టారు. సమావేశంలో మాజీ ఎంపీపీ కాటిపెల్లి సరోజన ఆదిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గౌరు నాగేష్, రైతుబంధు కమిటీ మాజీ జిల్లా సభ్యుడు దేవ మల్లయ్య, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ కదుర్క నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాతకు బోనాలు



మల్లాపూర్: మండల కేంద్రంలో ఆదివారం శ్రీ కనక దుర్గ ఆలయ కమిటీ అధ్వర్యంలో బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలతో తరలివచ్చి దుర్గాదేవి అమ్మవారికి సమర్పించారు. అనంతరం ఆలయ అర్చకులు మహిళలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పూండ్ర శ్రీనివాస్‌రెడ్డి, బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు ముద్దం సత్యనారాయణగౌడ్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్లు ముద్దం శరత్‌గౌడ్, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

మడేలయ్య స్వామికి..



మల్లాపూర్: మండల కేంద్రంలో ఆదివారం రజక సంఘం ఆధ్వర్యంలో మడేలయ్య స్వామికి బోనాలు చేశారు. మహిళలు బోనాలతో తరలివచ్చి మడేలయ్య స్వామివారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో కిసాన్‌కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతిరెడ్డి, మాజీ ఎంపీపీ నల్ల రాజన్న, సీనియర్ నాయకులు బద్దం నర్సారెడ్డి, కోటగిరి ఆనంద్‌గౌడ్, రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

అచ్చుబండ పోచమ్మకు..



జగిత్యాలటౌన్: పట్టణంలోని ధరూర్ క్యాంపులో అచ్చుబండ పోచమ్మ తల్లికి ప్రైం హైట్స్ అపార్ట్‌మెంట్ వాసులు ఆదివారం బోనాలు సమర్పించారు. డప్పు చప్పుళ్ల మధ్య అచ్చుబండ పోచమ్మ తల్లి ఆలయానికి తరలివెళ్లిన మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.

పోచమ్మ తల్లికి బోనాలు: ఆషాఢమాసాన్ని పురస్కరించుకుని ఆదివారం జగిత్యాల పట్టణంలోని విద్యానగర్ మైసమ్మ తల్లికి విద్యానగర్ కాలనీవాసులు బోనాలు సమర్పించారు. అనంతరం మైసమ్మ తల్లి, లక్ష్మీదేవి అమ్మవార్లకు చీరే,సారెతో పాటు ఒడి బియ్యం సమర్పించారు. కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆరోగ్యమైన సమాజంతోనే దేశాభివృద్ధి



మల్లాపూర్: ఉచిత వైద్యశిబిరంలో చిన్నారికి పరీక్షలు చేస్తున్న డాక్టర్ చైతన్య

మల్లాపూర్ : ఆరోగ్యమైన సమాజంతోనే దేశాభివృద్ధి సాధ్యమని సిరి చిల్డ్రన్ హస్పిటల్ వైద్యుడు డ్యా× చిలుక చైతన్య అన్నారు. ఆదివారం మల్లాపూర్ మండల కేంద్రంలో సిరి చిల్డ్రన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్యశిబిరాన్ని స్థానిక నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామీణ ప్రాంతాలలో నిరుపేదల కోసం ఉచిత వైద్యశిబిరాలను నిర్వహించడం వారి సామాజిక బాధ్యతగా అభివర్ణించారు. ఈ వైద్యశిబిరంలో 90 మంది పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బీజేపీ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు పూండ్ర శ్రీనివాస్‌రెడ్డి, గోపిడి శ్రీనివాస్‌రెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ ముద్దం శరత్‌గౌడ్, వీడీసీ చైర్మన్ సంగ గంగరాజం, వనసంరక్షణ సమితి చైర్మన్ రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

వరదకాలువకు నీరు విడుదల చేయాలి

కథలాపూర్: ఎస్సారెస్పీ వరదకాలువలోకి త్వరగా నీరు విడుదల చేసి పంటలను కాపాడాలని రైతు ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షుడు బద్దం మహేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కథలాపూర్‌లో ఆయన మాట్లాడుతూ వరదకాలువలో నీరు లేకపోవడంతో వరి, మొక్కజొన్న పంటలకు నీరందక ఎండిపోయే పరిస్థితి నెలకొందన్నారు. కాళేశ్వరం రివర్స్ పంపింగ్‌తో నీరు విడుదల చేస్తే జిల్లాలోని రైతులకు మేలు జరుగుతుందన్నారు. ప్రభుత్వం తక్షణమే వరదకాలువలోకి నీరు విడుదల చేయాలని లేకపోతే రైతులతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు జవిడి తిరుపతిరెడ్డి, పుర్కుటపు గంగారెడ్డి, బద్దం మహిపాల్‌రెడ్డి, ప్రిన్స్‌రెడ్డి పాల్గొన్నారు

తీన్మార్ మల్లన్నపై కఠిన చర్యలు తీసుకోవాలి

సారంగాపూర్: ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ నాయకురాలు కొల్ముల శారద డిమాండ్ చేశారు. ఆదివారం బీర్‌పూర్‌లో మాట్లాడారు. ఎమ్మెల్సీ కవితపై తీన్మార్ మల్లన్న చేసిన అనుచిత వ్యాఖ్యలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ మహిళలను గౌరవించే ప్రభుత్వమే అయితే కవితపై మల్లన్న చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించి చర్యలు తీసుకునేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తేలు రాజు, నేరెల్ల సుమన్‌గౌడ్, మాజీ సర్పంచ్‌లు తాటి లక్ష్మి, శీలం శిరీష, మాజీ ఎంపీటీసీ వొడ్నాల రజిత తదితరులు పాల్గొన్నారు

కుక్కల బెడద నివారణకు చర్యలు తీసుకోవాలి

మెట్‌పల్లి: పట్టణంలో కుక్కల బెడద నివారణకు మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కంబ శంకర్ ఆదివారం కోరారు. ప్రతీ వార్డులో కుక్కల బెడద తీవ్రంగా ఉందని, వీటి దాడులతో ప్రజలు గాయాలపాలవుతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు కుక్కల బెడదపై దృష్టి సారించి వాటి నివారణకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

స్థానిక సంస్థల్లో విజయానికి కష్టపడాలి



మండల స్థాయి సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు

సారంగాపూర్: స్థానిక సంస్థల్లో సంపూర్ణ విజయం సాధించడానికి ప్రతీ ఒక్కరు కష్టపడి పనిచేయాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని పెంబట్ల గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ మండల స్థాయి సమావేశం మండల అధ్యక్షుడు తేలు రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అన్ని గ్రామాల్లో సర్పంచ్‌లతో పాటు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలను గెలవడానికి కార్యకర్తలు, నాయకులు ఇంటింటా వెళ్లి పాలక కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయని హామీలను వివరించాలని నిర్ణయించారు. ఎమ్మెల్సీ కవితపై తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అనంతుల గంగారెడ్డి, మాజీ విండో చైర్మన్ సాగి సత్యం రావు, మాజీ సర్పంచ్‌లు భైరి మల్లేశం, పల్లపు వెంకటేష్, భూక్య సంతోష్, కొండ శ్రీలత, వొడ్నాల లావణ్య, నాయకులు జలేందర్, ఎండబెట్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అందంగా లేనా..!



మల్యాల: కొండగట్టులో కోతుల విన్యాసాలు చూస్తుంటే మానవులు కోతుల రూపం నుంచి పరిణామం చెందారనే మాటలు నిజమనిపిస్తుంది. మల్యాల మండలం ముత్యంపేటలోని శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయ పరిసరాల్లో వానరాల విన్యాసాలు భక్తులను అకట్టుకుంటున్నాయి. ఓ వానరం చీరను కప్పుకుంటూ, తలపై నుంచి చీర కప్పుకొని, అందంగా ఉన్నానా అన్నట్టుగా ఆటలు ఆడటం భక్తులను ఆకట్టుకుంది.



కథలాపూర్: మండలంలోని సిరికొండ జెడ్పీ హైస్కూల్‌లో భోజనశాల గది అసంపూర్తి నిర్మాణంలో ఉంది. భోజనశాల లేకపోవడంతో విద్యార్థులు చెట్ల నీడన, తరగతి గదుల్లో కూర్చుండి మధ్యాహ్న భోజనం తింటున్నారు. అధికారులు చొరవ చూపి భోజనశాల గది నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
లోకిని శ్రీనివాస్, ఎంఈవో, కథలాపూర్, సెల్ నంబర్: 6305489170

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి ‘సాక్షి’ కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

ప్రభుత్వ పాఠశాల నూతన భవనానికి నిధులు



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

మెట్‌పల్లి: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నూతన భవన నిర్మాణానికి ప్రభుత్వం రూ.3.90కోట్లను మంజూరు చేయాలని నిర్ణయించిందని పీసీసీ కోఆర్డినేటర్ ఎండీ ఆవేజ్ స్పష్టం చేశారు. నూతన భవనాన్ని నిర్మించే పాఠశాల స్థలాన్ని ఆదివారం ఆయన పరిశీలించి మాట్లాడారు. ఇదే పాఠశాలలో తాను చదువుకున్నానని, భవనం శిథిలావస్థకు చేరుకుని ప్రమాదకరంగా మారిన విషయాన్ని తెలుసుకుని ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకపోయినట్లు తెలిపారు. నూతన భవనాన్ని నిర్మించాల్సిన ఆవశ్యకతను వారికి వివరించి అవసరమైన నిధులను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశానన్నారు. వారి ఆదేశాల మేరకు అధికారులు భవనాన్ని పరిశీలించి ప్రతిపాదనలు పంపగా, ప్రభుత్వం నిధులను మంజూరు చేయాలని ఆర్థిక శాఖకు సూచించిందన్నారు. అక్కడి నుంచి అనుమతులు రాగానే టెండర్ల ప్రక్రియను పూర్తి చేసి పనులను ప్రారంభిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి పెంట ప్రణయ్ తదితరులున్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



చెక్కు అందిస్తున్న నాయకులు

మల్లాపూర్: పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వ ధ్యేయమని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ వాకిటి సత్యంరెడ్డి అన్నారు. ఆదివారం మల్లాపూర్ మండలంలోని వాల్గొండలో కుమ్మరి స్వామికి మంజూరైన రూ.23,500ల సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆదివారం ఆయనకు అందజేశారు. మాట్లాడుతు వైద్యం చేయించుకునే స్తోమత లేని పేదల కోసం కాంగ్రెస్ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు సహకారంతో సీఎంఆర్ఎఫ్‌తో నిధులు మంజూరు చేయిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లంబాడిపెల్లి రాజేందర్, ఇస్లావత్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

కారోబార్, బిల్ కలెక్టర్ల జేఏసీ జిల్లా చైర్మన్‌గా గంగమల్లు



ఎన్నికైన నూతన కార్యవర్గం

జగిత్యాలరూరల్: జగిత్యాల జిల్లా కారోబార్, బిల్ కలెక్టర్ల జేఏసీ చైర్మన్‌గా గంగమల్లు ఆదివారం ఎంపికయ్యారు. ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన జేఏసీ కార్యవర్గాన్ని ప్రకటించారు. గౌరవ అధ్యక్షుడిగా కిరణ్, వైస్ చైర్మన్‌గా సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా సురేశ్, కోశాధికారిగా వేములభరణి, ఉపాధ్యక్షులుగా శ్రీకాంత్, రమేశ్, రాకేశ్, మీడియా ఇన్‌చార్జిగా రమేశ్, పాషా, గంగాధర్‌లను ఎన్నుకున్నారు.

అలరించిన గోరింటాకు వేడుకలు



జగిత్యాలటౌన్: ఆషాఢమాసాన్ని పురస్కరించుకుని కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం ఆధ్వర్యంలో ఆదివారం జగిత్యాల దేవిశ్రీగార్డెన్స్‌లో నిర్వహించిన గోరింటాకు వేడుకలు అలరించాయి. కార్యక్రమంలో కళాశ్రీ సేవాసంస్థ గుండేటి రాజు, రచయిత్రులు అయిత అనిత, లక్కరాజు శ్రీలక్ష్మి, ములస్తం లావణ్యతో పాటు మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి, రుద్రంగి రమాదేవి, సవిత కంకటి, బద్రి రేఖ, బాలె శోభ, గుండేటి రాణి, బుర్ర శ్యామల, భోగ ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



రాయికల్: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 1996–1997లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులంతా కలిసి ఆదివారం మూటపెల్లిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఆనాడు చదువుతున్న సమయంలో చేసిన అల్లర్లు గుర్తు చేసుకుంటు సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.